క్లుప్తంగా

అన్ని రకాల వరిధాన్యానికి బోనస్ అందించాలి

చిట్యాల : ప్రభుత్వం అన్ని రకాల వరిధాన్యాలకు రూ.500 బోనస్ అందించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ఉరుమడ్ల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీని పూర్తి చేయాలని, తిరిగి వ్యవసాయ రుణాలను అందించాలన్నారు. అనంతరం చిట్యాలలో కుటుంబ సర్వే పరిశీలనకు వచ్చిన కలెక్టర్‌ను ఆయన కలిసి రైతులకు రైతు భరోసాను ఇవ్వాలని, రుణాలను మాఫీ చేయాలని కోరారు. ఆయన వెంట పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఐతరాజు నర్సింహ, రైతు సంఘం మండల అధ్యక్షుడు లడే రాములు, బెలిజ మల్లయ్య ఉన్నారు.

రాష్ట్ర స్థాయి కథల పోటీలకు హన్సిక ఎంపిక


హన్సికకు బహుమతి అందజేస్తున్న అలేఖ్య

చిట్యాల : బాలల దినోత్సవం సందర్భంగా ఇటీవల తెలంగాణ సాహిత్య అకాడమి, తెలంగాణ సంగీత నాటక అకాడమిల ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కథల పోటీల్లో మండలంలోని గుండ్రాంపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని సీమ హన్సిక రచించిన 'సాహసం' కథ ప్రోత్సాహక బహుమతికి ఎంపికైంది. గురువారం హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో పోత్సాహక బహుమతిగా జ్ఞాపికను, నగదు బహుమతిని, సర్టిఫికెట్‌ను తెలంగాణ సంగీత ఆకాడమి చైర్‌పర్సన్ వుంజాల అలేఖ్య, ప్రముఖ కవి అందెశ్రీ విద్యార్థిని హన్సికకు అందజేశారు. ఈ సందర్భంగా హన్సిక మాట్లాడుతూ.. తనను ప్రోత్సహించిన తెలుగు ఉపాధ్యాయురాలు కవయిత్రి డాక్టర్ ఉప్పల పద్మకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హన్సికను పలువురు అభినందించారు.

ధాన్యం తూకాల్లో తేడా వస్తే చర్యలు తప్పవు

నార్కట్‌పల్లి : కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకాల్లో తేడాలు వస్తే పర్యవేక్షణ అధికారులపై చర్యలు తీసుకోనున్నట్లు డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని చౌడంపల్లి, బ్రాహ్మణవెల్లంల, కొండపాక గూడెం, ఆమ్మబోలు, నెమ్మాని గ్రామాల్లోని ఐకేపీ కేంద్రాలను ఆయన సందర్శించి తూకం వేసే విధానాన్ని పరిశీలించారు. అమ్మనబోలు గ్రామంలో ప్రతి బస్తాకు 300గ్రాములు ఎక్కువ తూకం వేస్తున్నట్లు గమనించి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా నిబంధనల ప్రకారం తూకం వేయాలని సూచించారు. ఆయన వెంట ఏపీఎం శ్రీదేవి, సీసీలు ఉన్నారు.

జూడో పోటీలకు జట్టు ఎంపిక


జుడో జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

నల్లగొండ రూరల్ : మధ్యప్రదేశ్ వేదికగా జరగనున్న జూడో పోటీల్లో పాల్గొనే జట్టు ఎంపికను గురువారం పట్టణ పరిధిలోని ఎంజీ యూనివర్సిటీలో స్పోర్ట్స్ బోర్డ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 100 కేజీల విభాగంలో అబ్దుల్‌అర్బాజ్, ఎంజీయూ - సీసీబీఎం, భవానీప్రసాద్ యూసీసీబీఎం- ఎంజీయూ, 90కిలోల విభాగంలో మణిశంకర్ ఎంఎంఆర్ ఫిజికల్ ఎడ్యుకేషన్, 81కిలోలు కృష్ణయాదవ్ ఎంఎంఆర్‌సీ ఫిజికల్ ఎడ్యూకేషన్, 73కిలోలు పూర్ణచందర్ యూసీసీబీం -ఎంజీయూ, 66కిలోలకు సాయివర్ధన్‌రెడ్డి, 60కిలోలకు రవీందర్‌కుమార్ నీలగిరి డిగ్రీ కళాశాల విద్యార్థులు అర్హత పొందినట్లు స్పోర్ట్స్ సెక్రటరీ డా హరీష్‌కుమార్ తెలిపారు. ఎంపికల్లో యూనివర్సిటీ పీడీ డా.రమావత్ మురళి, సెలెక్టర్లు ఎండీ అష్రఫ్‌అహ్మద్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు రక్షణ కల్పించాలి


నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

కేతేపల్లి : విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు రమేష్ కోరారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై దాడికి నిరసనగా గురువారం మండలంలోని భీమారం జెడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిలా పనిచేస్తున్న ఉద్యోగులపై దాడులకు పురికొల్పేలా రాజకీయాలు చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం భిక్షమయ్య, పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె శివయ్య, ఉపాధ్యాయులు గుమ్మడవెల్లి రమేష్, వెంకటేశ్వర్లు, ఎల్.శ్రీధర్, శేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలల దినోత్సవం

నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో గురువారం జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జాతీయ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాలల్లో విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణ ఆకట్టుకుంది. అనంతరం పాఠశాలల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

– సాక్షి నెట్‌వర్క్


మునుగోడు : జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు


శాలిగౌరారం : బాలల దినోత్సవంలో పాల్గొన్న ఎంపీడీఓ, ఎంఈఓ


రామగిరి(నల్లగొండ) : ఓక్ శ్రీ పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు


చండూరు : సన్‌షైన్ పాఠశాలలో ..


మర్రిగూడ : హైస్కూల్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు చేస్తున్న విద్యార్థులు


చిట్యాల : నేరడ ప్రభుత్వ పాఠశాలలో వివిధ వేషధారణలో విద్యార్థులు


కేతేపల్లి : కొర్లపహాడ్ మోడల్‌స్కూల్‌లో..


కట్టంగూర్ : సాందీపని పాఠశాలలో..


నల్లగొండలోని డోన్ స్కూల్‌లో..

చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి


చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న నకిరేకల్ కోర్టు సివిల్ జడ్జి ఆరీఫ్

శాలిగౌరారం : భారతన్యాయ, రాజ్యాంగ చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని నకిరేకల్ సివిల్ కోర్టు జడ్జి షేక్ ఆరీఫ్ అన్నారు. మండలంలోని వల్లాల గ్రామంలో గల ప్రభుత్వ మోడల్‌స్కూల్‌లో నకిరేకల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం చట్టాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్జి ఆరీఫ్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు విద్యతో పాటూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం బాల దినోత్సవం సందర్భంగా లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గేయ, నాట్య, వ్యాసరచన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జడ్జి షేక్ ఆరీఫ్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో శాలిగౌరారం సీఐ కొండల్‌రెడ్డి, నకిరేకల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పూజర్ల శంభయ్య, శాలిగౌరారం సీఐ కొండల్‌రెడ్డి, ఎస్‌ఐ సైదులు, పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, వైద్యుల ఉపేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జ్ఞాపకాలు సాహిత్య రచనలకు పురిగొల్పుతాయి

- ప్రముఖ సాహితీవేత్త ఏనుగు నర్సింహారెడ్డి


'జర్నీ' కథల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖ సాహితీవేత్త ఏనుగు నర్సింహారెడ్డి

చిట్యాల : మనలోని జ్ఞాపకాలు సాహిత్యంలో నిలిచిపోయే ఎన్నో రచనలకు పురిగొల్పుతాయని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఎనుగు నర్సింహారెడ్డి అన్నారు. మండలంలోని వట్టిమర్తి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థుల యాత్ర నేపథ్యంలో రాసిన 'జర్నీ' కథల పుస్తకాన్ని గురువారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఆవిష్కరించారు. పాఠశాల హెచ్‌ఎం రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు రచనలను రాసేందుకు ఉపాధ్యాయులు ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. గతంలో ఈ పాఠశాల విద్యార్థులు రచించిన 'రెక్క విప్పిన బాల్యం' కథల పుస్తకం వినూత్న ప్రయోగమని, బాల సాహిత్యంలో అద్భుతమన్నారు. కార్యక్రమంలో భాగంగా 'జర్నీ' పుస్తక సమీక్షను సాహితీవేత్త డాక్టర్ సాగర్ల సత్తయ్య నిర్వహించగా పుస్తక సంపాదకులు, ఆ పాఠశాల ఉపాధ్యాయులు పెరుమాళ్ల ఆనంద్, పొట్టబత్తుల రామకృష్ణతో పాటు కార్యక్రమంలో సాహితీవేత్తలు డాక్టర్ మేరెడ్డి యాదగిరిరెడ్డి, కూరెళ్ల శ్రీనివాస్, డాక్టర్ ఉప్పల పద్మ, కుకుడాల గోవర్ధన్, డోకూరి శ్రీనివాస్‌రెడ్డి, శేపూరి నర్సింహ, సాగర్ల నరేష్, బూరుగు గోపికృష్ణ, మేడి హరికృష్ణ, శీలం మధుసూదన్, చేపూరి మధు బాబు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక


విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న చెస్ అసోసియేషన్ నాయకులు

నల్లగొండ టూటౌన్ : రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్) అండర్–19 బాలుర విభాగంలో పట్టణంలోని గౌతమి కళాశాల విద్యార్థి బాషిక్ ఇమ్రోజు చెస్‌లో 5 రౌండ్లలో 4.5పాయింట్లు సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. గురువారం రంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన పోటీల్లో విజయం సాధించి ఈనెల 19నుంచి కలకత్తాలో జరగనున్న జాతీయ స్థాయి చెస్ పోటీల్లో పాల్గొననున్నారు. అదే విధంగా సూర్యాపేట వాగ్గేవి కాలేజీకి చెందిన అమర్‌నాథ్ 4వ స్థానం పొంది జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారులు పోటీలకు ఎంపిక కావడం పట్ల చెస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కరుణాకర్‌రెడ్డి, కోచ్ మట్టయ్య, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఇందిర వారికి అభినందనలు తెలిపారు.

సర్వేలో చిట్యాల మున్సిపాలిటీ మొదటి స్థానం

- కలెక్టర్ ఇలా త్రిపాఠి


సర్వేలో వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్

చిట్యాల : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేలో చిట్యాల మున్సిపాలిటీలో 61శాతం సర్వే పూర్తి చేసి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిందని కలెక్టర్ ఇలా త్రిపాఠి పేర్కొన్నారు. గురువారం మున్సిపాలిటీలోని పది, తొమ్మిదవ వార్డులో చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేను ఆమె పరిశీలించి ఎన్యుమరేటర్లతో మాట్లాడారు. రోజువారీగా చేపడుతున్న కుటుంబాల సర్వే సంఖ్య, సర్వేలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సర్వేలో భాగంగా పదోవార్డులోని కుటుంబాలకు చెందిన వివరాలను ఆమె నేరుగా పలువురు గృహ యజమానులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఆనంతరం ఆమె మాట్లాడారు. ఎన్యుమరేటర్‌లు సర్వేను ఎలాంటి తప్పులు దొర్లకుండా గృహ యజమానుల పూర్తి సమాచారాన్ని నమోదు చేయాలన్నారు. ఆమె వెంట మండల ప్రత్యేకాధికారి శ్రవణ్, తహసీల్దార్ కృష్ణ నాయక్, మున్సిపల్ కమిషనర్ వీరేందర్, ఎంపీడీఓ జయలక్ష్మి, ఎన్యుమరేటర్లు ఉన్నారు.

సర్వేను వేగవంతం చేయాలి

మర్రిగూడ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వేను మరింత వేగవంతం చేయాలని తహసీల్దార్ బక్క శ్రీనివాసులు అన్నారు. గురువారం మండలంలోని తిరగండ్లపల్లిలో ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు నిర్వహిస్తున్న సర్వేను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఆయన వెంట ఎంపీఓ బండారు రవికుమార్, సూపర్‌వైజర్లు ఉన్నారు.

రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే వేముల వీరేశం, డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి


కేతేపల్లిలో సహకార జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం, డీసీఎంఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి


శాలిగౌరారం పీఏసీఎస్ కార్యాలయం ఎదుట జెండా ఎగురవేస్తున్న సంఘం చైర్మన్ మురళి

కేతేపల్లి : రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సహకార సంఘం 71వ వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో సహకార (ఏడు రంగుల) జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన రైతులందరికీ రూ.2లక్షల వరకు రుణమాఫీ చేశామన్నారు. సహకార సంఘాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రైతులతో కలిసి ఎమ్మెల్యే సహకార గీతాన్ని ఆలపించారు. ఎన్‌డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్‌చైర్మన్ జి.సుధీర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కోట మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీ బొజ్జ సుందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్, రైతులు ఎం.వెంకట్రాంరెడ్డి, జటంగి వెంకటనర్సయ్యయాదవ్, కోట పుల్లయ్య, బీరం జాన్‌రెడ్డి, మట్టి సాల్మన్, కత్తుల వీరయ్య, గుండగాని వెంకన్న, చింతా ఆంధ్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సహకార వారోత్సవాలు

శాలిగౌరారం : మండల కేంద్రంలోని పీఏసీఎస్‌లో 71వ అఖిల భారత సహకార వారోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) కార్యాలయం ఎదుట సంఘం చైర్మన్ తాళ్లూరి మురళి సహకార జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సహకార బ్యాంకులు, సంఘాల ద్వారా ఖాతాదారులకు, రైతులకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ పంట రుణాలతో పాటూ స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు, బంగారు ఆభరణాలపై రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. సహకార సంఘాల బలోపేతం కోసం సహకార సంఘాల వాటాదారులు, సహకార బ్యాంకు ఖాతాదారులు పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో సంఘం వైస్‌చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి, డైరెక్టర్లు రస్తాపురం సోమయ్య, గిరగాని వెంకన్న, వంగూరి కవిత, దాసరి అవిలయ్య, సంఘం సీఈఓ నిమ్మల ఆంజనేయులు, సంఘం సభ్యులు జోగు శ్రీను, చింత ధనుంజయ్య, చిత్తలూరి జీడికల్లు, వడ్లకొండ పరమేశ్, లోడె పద్మావతి, చిలుక గుణవతి, ఉప్పరబోయిన నరేశ్, సంఘం సిబ్బంది యారాల పద్మ, కర్నాటి శంకర్, నిమ్మల నరేశ్, చిలుకూరి సుమన్, జయరాజు, రైతులు పాల్గొన్నారు.

నవభారత నిర్మాణానికి జవహర్‌లాల్ నెహ్రూ కృషి


నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి, మోహన్‌రెడ్డి

నల్లగొండ : నవభారత నిర్మాణానికి జవహర్‌లాల్ నెహ్రూ ఎంతో కృషి చేశారని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్లాక్ టవర్ సెంటర్‌లో నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. నెహ్రూ ఆశయ సాధన కోసం కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నాయకులు కత్తుల కోటి, సమద్, చిన్నాల అలివేలుజానయ్య, జూలకంటి సైదిరెడ్డి, కిన్నెర అంజి, గాలి నాగరాజు, మామిడి కార్తీక్, సుంకు ధనలక్ష్మి, పాదం అనిల్, వెంకట్‌రెడ్డి, కంచర్ల ఆనంద్‌రెడ్డి, కూసుకుంట్ల రాజిరెడ్డి, రంజిత్, గోవర్ధన్, హరిప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'ఉపాధి' పనులపై ఓపెన్ ఫోరం


మర్రిగూడ : మండలంలో ఏప్రిల్ 1, 2023 నుంచి మార్చి 31, 2024 వరకు రూ.6కోట్ల వ్యయంతో చేపట్టిన ఉపాధి పనులకు సంబంధించిన సామాజిక తనిఖీని (ఓపెన్ ఫోరం) గురువారం మండల కేంద్రంలోని ఎన్‌ఆర్‌ఈజీఎస్ కార్యాలయం ఎదుట అధికారులు నిర్వహించారు. ఈ సామాజిక తనిఖీలో భాగంగా ఆడిట్ నిర్వాహకులు లోటుపాట్లను సమావేశంలో అధికారుల ముందు తెలిపారు. పలు గ్రామాల్లో కాల్వ పనుల్లో తేడాలు, మస్టర్ షిఫ్టింగ్ వంటి పనుల్లో అవకతవకలు జరిగినట్లు ఆడిట్ సభ్యులు వెల్లడించగా జిల్లా అధికారులు సంబంధిత సిబ్బందిని ప్రశ్నించి సమాధానాలు రాబట్టారు. ముమ్ముందు పనుల్లో ఎలాంటి తప్పులు దొర్లినా ఉపేక్షించబోమని అడిషనల్ డీఆర్‌డీఓ కె.నవీన్‌కుమార్ సిబ్బందిని హెచ్చరించారు. కార్యక్రమంలో డీఈఓ సీహెచ్.వేణుగోపాల్‌రావు, అంబుడ్స్‌మెన్ ఎండీ.గౌరి, పి.గౌతమి, ఎండీ.ఫసియొద్దిన్, జె.తుల్జానాయక్, ఎంపీడీఓ జి.చినమునయ్య, ఎస్‌ఆర్‌పీ వి.వెంకన్న, ఎండీ.జహీరొద్దిన్, ఇన్‌చార్జ్ ఏపీఓ విజయ్, టీఏలు, ఎఫ్ఏలు ఉన్నారు.

నేడు కార్తీక పౌర్ణమి వేడుకలు

రామగిరి(నల్లగొండ) : కార్తీక మాసం సందర్భంగా పట్టణంలోని శివాలయాల్లో శుక్రవారం ఉదయం తెల్లవారుజాము నుంచి భక్తులు శివుడిని దర్శించుకోనున్నారు. ఈ సందర్భంగా రుద్రాభిషేకాలు నిర్వహించేందుకు ఆలయాల్లో ఏర్పాట్లు చేశారు.

చెర్వుగట్టులో ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి : కార్తీకమాసం సందర్భంగా మండలంలోని చెర్వుగట్టు శ్రీపార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవాలయంలో గురువారం భక్తులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కార్తీక దీపాలు వెలిగించి మొక్కులను తీర్చుకున్నారు.


రామగిరి (నల్లగొండ) : విద్యుత్ దీపాలతో ఛాయా సోమేశ్వరాలయం


నార్కట్‌పల్లి : చెర్వుగట్టులో మహిళలు వెలిగించిన కార్తీక దీపాలు

అయ్యప్పస్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక


ప్రమాణస్వీకారం చేస్తున్న కమిటీ సభ్యులు

రామగిరి(నల్లగొండ) : పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో దేవస్థానం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు గురువారం ఆలయంలో ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడారు. ఆలయ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామన్నారు. అనంతరం నూతన కమిటీని రిజిస్ట్రేషన్ చేశారు. ఆలయంలో నవంబర్ 15న సాయంత్రం మండల కలశ ప్రతిష్ఠ కార్యక్రమం ప్రారంభం కానున్నందున 41రోజులు ఉదయం అయ్యప్పస్వామి అభిషేకాలు, మధ్యాహ్నం భక్తులకు అన్నదానం, రాత్రి పడి పాట కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు కొలనుపాక రవికుమార్, ప్రధాన కార్యదర్శి బోయపల్లి లక్ష్మణ్‌గౌడ్, కోశాధికారి బూరుగు బాల మల్లయ్య, ఉపాధ్యక్షులు బండ వెంకటేశ్వర్లు, బొడ్డు శంకర్, సహాయ కార్యదర్శి కలగోని కొండల్, అల్లివేణు యాదవ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ తాతా లక్ష్మీనాథ్, మేడం విశ్వప్రసాద్, కోరెళ్ల వెంకటేశ్వర్లు, విఘ్నేశ్వర్‌రెడ్డి, రాచకొండ చందు, తుపాకీ భిక్షం, ఆలయ ప్రధాన గురుస్వామి, నోముల శ్యామ్, ఉపగురుస్వామి కలిశన్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఉపకేంద్రం తనిఖీ

చిట్యాల : మండలంలోని వట్టిమర్తి గ్రామంలోని ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రాన్ని డీఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపకేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. రోజువారిగా వస్తున్న రోగుల వివరాలు, మందుల నిల్వలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో చిట్యాల పీహెచ్‌సీ వైద్యాధికారి వెంకటేశ్వర్లు, ఏఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.


ఏఎన్ఎంలతో మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ

సంక్షిప్త సమాచారం

మంటలు అంటుకుని అర్చకుడికి గాయాలు

నకిరేకల్ : పట్టణంలోని శివాలయంలో మంటలు వ్యాపించి పూజారికి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన గురువారం ఉదయం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన దీక్షిత్ అభిషేక్ స్థానిక శివాలయంలో అర్చకుడిగా పనిచేస్తున్నాడు. రోజు వారీ పూజ కార్యక్రమాల్లో భాగంగా గురువారం గర్భగుడిలో ఫ్లోర్ క్లీనింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు ఆలయంలో దీపం మంట పూజారి ధోతికి అంటుకుని చేతికి, కాళ్లకు గాయాలయ్యాయి. వెంటనే భక్తులు గమనించి అతడిని చికిత్స నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సర్టిఫికెట్లను పునఃపరిశీలించాలి

రామగిరి(నల్లగొండ) : ఇటీవల జరిగిన డీఎస్సీ ఉద్యోగ నియామకాలలో అనర్హులకు ఉద్యోగాలు ఇచ్చారని సర్టిఫికెట్లను పునఃపరిశీలించాలని డీఎస్సీ అభ్యర్థులు కోరారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. డీఎస్సీ నోటిఫికేషన్ నిబంధనల ప్రకారం బీకామ్ అభ్యర్థులు స్కూల్ అసిస్టెంట్ సోషల్ ఉద్యోగానికి అనర్హులన్నారు. కాని కొంత మంది బీకామ్ చేసిన వారికి ఉద్యోగాలు ఇచ్చారని పేర్కొన్నారు. వెంటనే సంబంధిత వ్యక్తుల సర్టిఫికెట్లను పున:పరిశీలించి అర్హులైన వారికి ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో హరిప్రసాద్, జానీ, ఎం.సైదులు, అంబేద్కర్, రమేష్ తదితరులు ఉన్నారు.

క్లోరల్ హైడ్రేడ్ స్వాధీనం

నకిరేకల్ : పట్టణంలో ఎక్సైజ్ అధికారులు గురువారం దాడులు నిర్వహించి కల్లు తయారీకి వాడే మందును స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం .. పట్టణంలోని పలు దుకాణాలకు కల్లు తయారీలో వాడే మత్తు పదార్థాలు క్లోరల్ హైడ్రేడ్ (గుల్లో పదార్థం అయిన క్లోరల్ హైడ్రేడ్) సరఫరా చేస్తున్నారనే సమాచారంతో దాడులు చేపట్టినట్లు సీఐ తెలిపారు. ఈ దాడుల్లో పట్టణానికి చెందిన నరేష్, వెంకటేష్ అనే వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి ఒక పల్సర్ బైక్, 30కేజీల క్లోరల్ హైడ్రెడ్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ దాడులు ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ సంతోష్ ఆధ్వర్యంలో చేపట్టారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో వ్యక్తికి రూ.3వేల జరిమానా

నల్లగొండ క్రైం : పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు గురువారం డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ తనిఖీలో పట్టుబడిన తిప్పర్తి మండలంలోని జొన్నలగూడెం గ్రామానికి చెందిన మర్రి జనార్దన్‌కు కోర్టు ఒక రోజు జైలు శిక్షతో పాటు రూ.3వేల జరిమానా విధించింది. మద్యం తాగి వాహనాలు నడపొద్దని, ప్రజల రక్షణ కోసమే నిరంతరం డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ట్రాఫిక్ ఎస్ఐ రాజు వెల్లడించారు.

మర్రిగూడ ఎస్ఐగా కృష్ణారెడ్డి

మర్రిగూడ : మండల నూతన ఎస్ఐగా మునగాల కృష్ణారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ కె.రంగారెడ్డి నల్లగొండకు బదిలీపై వెళ్లారు. కాగా కృష్ణారెడ్డి నల్లగొండలో పనిచేయగా మర్రిగూడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడతానని ఆయన అన్నారు.

మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న బీజేపీ

నార్కట్‌పల్లి : దేశంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల్లో మతోన్మాదాన్ని, మతతత్వాన్ని పెంచి పోషిస్తూ దేశ సమగ్రతను దెబ్బతీస్తుందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఎల్లారెడ్డిగూడెంలో నిర్వహించిన పార్టీ మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందాల ప్రమీల, ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, చింతపల్లి బయన్న, కుమ్మరి శంకర్, అర్ధం శ్రీను, కొప్పు శ్రవణ్‌కుమార్, ఐలయ్య, నన్నేసాహేబ్, రవి, కంఠమహేశ్వర్, సైదులు, శంకర్, నాగరాజు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.